ప్రజాశక్తి

శుక్రవారం 27 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పూర్తి సాక్ష్యాధారాలతో

నిందితులను అరెస్టు చేయాలి

- బాధితులకు న్యాయం చేసేలా చర్యలు
- సిట్ అధికారులకు ఎస్‌పి మల్లికగర్గ్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇళ్లస్థలాలు, వ్యవసాయ భూములపై నకిలీ పత్రాలు సష్టించిన నిందితులను పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని ఎస్‌పి మలికగర్గ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అక్కడ నకిలీ పత్రాలు, స్టాంప్స్, ఫోర్జరీ కేసులపై ఆమె సిట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా కేసులపై వివిధ దశల్లో దర్యాప్తులో పురోగతి, పలు శాఖల నుండి డాక్యుమెంట్స్ నిర్ధారించటం, నిందితుల గుర్తింపు, అరెస్ట్ ఇతర అంశాలపై ఆరా తీశారు. ఆ కేసుల్లో సంబంధిత డాక్యుమెంట్స్, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పలిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ కేసుల్లో జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాలు, కారణాలు వారీగా నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల సహకారంతో లోతుగా దర్యాప్తు చేయాలన్నారు. ఇళ్లస్థలాలు, ప్లాట్లు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, డికె, డెత్, ఈసి, ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలన చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులు, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. ఆయా స్థలాలపై నకిలీ పత్రాలు సష్టించిన నిందితులను పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని ఎస్‌పి పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్‌పి (క్రైమ్) ఎస్‌వి.శ్రీధర్‌రావు, ఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, డిఎస్‌పిలు నారాయణస్వామిరెడ్డి, అశోక్‌వర్ధన్, రామరాజు, సిట్ టీమ్ సిఐలు పాల్గొన్నారు.

'నకిలీ స్టాంపుల' విషయంలో

కీలక సూత్రధారులెవరు?

- అందరినీ అరెస్టు చేయాలనే బాలినేని ఉద్దేశం వెనుక ఆంతర్యమేంటి?
- ఇప్పటివరకూ నేరుగా రంగంలోకి వచ్చినవాళ్లే అరెస్టు
- ఫిర్యాదుల ఆధారంగా విచారణ కొనసాగిస్తున్న సిట్
- అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉదాసీనతే కొంపముంచిందా.?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నకిలీ స్టాంపుల్లో ఇంకా కీలక సూత్రధారులు బయటే ఉన్నారా? అసలు కీలకమైన వాళ్లను ఇంకా అరెస్టు ఎందుకు చేయడం లేదు? బాలినేని అందరినీ అరెస్టు చేయాలని పదేపదే చెప్పడం వెనుక అంతర్యం ఏమిటి? అంటే ఇంకా ఆయన చెప్పిన వ్యక్తులు బయటే ఉన్నారా? ఇలా అనేక రకాలుగా నకిలీ స్టాంపుల వ్యవహారంపై చర్చలు సాగుతున్నా యి. ఇప్పటివరకూ భూములు తమవంటూ నకిలీ స్టాంపులతో రంగంలోకి వచ్చిన వాళ్లనే అరెస్టు చేశారు. అయితే ఈ నకిలీ స్టాంపులు సృష్టించిందెవరు? వారికి తెరచాటు ఎవరు అండగా ఉన్నారన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది.

అరెస్టు కాబడ్డ వారి నుంచీ భారీగానే రబ్బరు స్టాంపులు, పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పత్రాల్లో ఉన్న వ్యక్తుల పేర్లు కొన్ని బయటకు వచ్చాయి. దీంతో వీళ్లు తమకు తాను రక్షించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇక్కడ బాలినేని అందరినీ లోపల వేయాలని వ్యూహాత్మకంగా చెప్పడంతో కొందరు వేరేమార్గాల్లో పాలకపక్ష పెద్దలను కలుస్తున్నారని వినికిడి. అరెస్టు కాకుండా విచారణపై ప్రభావం చూపుతున్నారనే చర్చ కూడా నడుస్తోంది. బహిరంగంగా పలువురు నేతల పేర్లు బయట వినిపిస్తున్నాయి. పెద్దపెద్ద వ్యక్తులు కావడంతో వారిపై ఫిర్యా దులు లేవనే సాకుతో వారి జోలికి పోలీసులు వెళ్లడం లేదనే చర్చ కూడా లేకపోలేదు. నకిలీ స్టాంపులను అడ్డు పెట్టుకొని పెద్దపెద్ద వాళ్ల స్థలాలకే ఎసరుపెట్టారు. ఇందులో పాలకపక్ష నేతలకు చెందిన భూములు కూడా ఉన్నాయి. ఆక్రమించే యత్నం చేసిన వాళ్లూ పాలకపక్ష నేతలకు సన్నిహితులు కావడం ఇక్కడ విడ్డూరంగా ఉంది. బాలినేనికి సన్నిహితుడుగా ఉన్న ఓ కాంట్రాక్టర్ స్థలాలకూ ఎసరు పెట్టారు. నిందితుడు కూడా అనుచరుడేనంటున్నారు. ఈ వివాదంపై ఫిర్యాదు కూడా చేశారు. ఏదేమైనా కీలక సూత్రధారులను పట్టించుకోవడం లేదనే విమర్శలూ వస్తున్నాయి. ఇప్పటివరకూ అరెస్టు కాబడ్డ వారిని చూస్తే వీరిపాత్ర ఈ కుంభకోణాల్లో ఎంతనేదీ చర్చగా మారింది. తయారు ఎక్కడ చేశారనేదీ స్పష్టత లేదు. విచారణలో ఏం చెప్పారనేదీ కీలకంగా మారింది. నకిలీ పత్రాలను అడ్డుపెట్టుకుని భూముల్లోకి వచ్చిన వారిని మాత్రం అరెస్టు చేశారు. ప్రస్తుతం 19 కేసులు నమోదు కాగా.. ఇప్పటివరకూ 20 మందిని అరెస్టు చేశారు. ఇవి కూడా రెండు, మూడు రోజుల ▶ 2లో

బిఎల్‌ఓలపై కూడా చర్యలు.?

- పోలీస్ అధికారుల సస్పెన్షన్‌తో పర్చూరులో కలకలం
- ఎస్‌పిని కలిసిన వైసిపి పర్చూరు ముఖ్య నేత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా ఫారం-7 దరఖాస్తుల సమాచారాన్ని తీసుకోవడమే కాకుండా బిఎల్వోలపై ఓట్ల తొలగింపు కోసం ఒత్తిడి చేశారన్న ఆరోపణలను ఎదుర్కొంటున్న నలుగురు పోలీస్ అధికారులు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ఈ అంశంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయం ఉన్న మరికొందరిపై చర్యలుంటాయన్న ప్రచారంతో పర్చూరు నియోజకవర్గ అధికారుల్లో కలవరం మొదలైంది. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ ఎన్నికల కమిషన్ కార్యకలాపాల్లో నేరుగా జోక్యం చేసుకుని చిక్కుల్లో పడిన పోలీసు అధికారులు తమ భవిష్యత్ గురించి ఆందోళన చెందుతూ అధికార పార్టీ నేతల ద్వారా ఈ ఇబ్బందుల నుంచి బయటపడే మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం ఫారం-7 దరఖాస్తుల సమాచారాన్ని బయటకు పంపిన బిఎల్వోలపై కూడా చర్యలు తీసుకోక తప్పని పరిస్థితులు ఉన్నట్లు చెబుతున్నారు.

పర్చూరు నియోజకవర్గంలో కొన్ని బూత్‌ల పరిధిలో మహిళా పోలీసులను బిఎల్వోలుగా నియమించారు. వారితో పోలీస్ అధికారులు వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఫారం-7 ద్వారా దాఖలైన దరఖాస్తుల విషయమై నేరుగా జోక్యం చేసుకున్నారు. గ్రామాల్లో వైసిపికి చెందిన వారు ఫారం-7 దరఖాస్తులు చేయగా, సదరు దరఖాస్తుల సమాచారాన్ని బిఎల్వోలు పోలీస్ అధికారులకు చేరవేశారు. సదరు ఫారం-7 ధరఖాస్తులపై బిఎల్వోలు తీసుకోవలసిన చర్యల గురించి సీఐ, ఎస్ఐలు వారితో వాట్సప్ చాట్ ద్వారా సంభాషిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఇలా చేయడం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు వ్యతిరేకం. నియోజకవర్గంలో 40 వేల దొంగ ఓట్లు ఉన్నాయని అధికార పార్టీ నేతలు విస్తృత ప్రచారం చేస్తూ టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతున్నట్లు గమనించిన పర్చూరు టిడిపి శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు సదరు వాట్సాప్ స్క్రీన్ షాట్లతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో విచారణ అనంతరం మార్టూరు సిఐ టి ఫిరోజ్, ఎస్సైలు ఎన్‌సి ప్రసాద్, కె కమలాకర్, కె అనూక్‌లను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఫారం 7 ధరఖాస్తుల విషయంలో తీసుకున్న చర్యల గురించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇదే అంశంలో ప్రమేయం ఉన్న బిఎల్వోలకు సంజాయిషీ నోటీసు ఇవ్వడం జరిగిందని వారి నుంచి సమాధానం మేరకు తదుపరి చర్యలుంటాయని పేర్కొన్నారు. దీంతో ఫారం-7 విషయంలో పోలీస్ వాట్సాప్ గ్రూపులో ఉన్న పలువురు మహిళా పోలీసుల ఉద్యోగ భవిష్యత్ ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. తమపై అధికారుల అదేశాల మేరకు నడుచుకున్న మహిళా పోలీసులు చిక్కుల్లో పడినట్లయింది. ఉన్నతాధికారులు బిఎల్వోలపై చర్యలకు సిద్ధపడుతున్న క్రమంలో పర్చూరు అధికార పార్టీ ముఖ్య నేత గురువారం జిల్లా ఎస్‌పిని కలిసి ఈ అంశం గురించి చర్చించినట్లు తెలుస్తోంది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోర్టులో పెట్టిన కేసు ఈ నెలాఖరులో విచారణకు రానుంది. ఫారం-7 దరఖాస్తుల సమాచా రాన్ని పోలీసు అధికారులకు చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 9 మంది బిఎల్వో లను విధుల నుంచి తప్పించినట్లు చెబుతు న్నారు. ఎన్నికల కమిషన్, కోర్టు ఈ చర్యలకు సంతృప్తి చెందితే సరే.. లేదంటే సదరు బిఎల్వోలపై కూడా కఠిన చర్యలు తప్పవని తెలుస్తోంది.

వెలిగొండ ప్రాజెక్టు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా సింధు సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ భూసేకరణ విభాగం మార్కాపురం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పి సింధు సుబ్రహ్మణ్యం గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. రామచంద్రపురం ఆర్డీవోగా పనిచేస్తున్న ఆమె మార్కాపురం వెలుగొండ ప్రాజెక్ట్ భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు.

సింధు సుబ్రహ్మణ్యంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

పోలీసులతో మాట్లాడుతున్న రైతులు

సాగునీటి కోసం..

పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన రైతులు

ఎగువ రైతులు ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడేస్తున్నారని ఫిర్యాదు

నకిలీ స్టాంపుల విషయంలో.. కీలక సూత్రధారులెవరు?

(మొదటిపేజీ తరువాయి)

పాటు వేగంగానే సాగాయి. మళ్లీ నాలుగు రోజులుగా అరెస్టులు లేవు. విచారణ వేగంగా సాగుతుందా? లేదా? అనేదీ స్పష్టత లేదు. ఎస్పీ మల్లికగర్గ్ మాత్రం నిత్యం సిట్ బృందంతో సమీక్షలు చేస్తున్నారు. విచారణ వేగవంతం చేయాలని ఆదేశిస్తున్నారు. అయితే కేసుల్లో పురోగతి కనిపించడం లేదనే చర్చ నడుస్తోంది. బయట పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. వారిని అరెస్టు ఎందుకు చేయడం లేదనే దానిపైనా చర్చ నడుస్తోంది. అయితే పోలీసులకు నిర్ధిష్టంగా పిర్యాదులు చేయాల్సి ఉంది. నేరం రుజువయ్యాకే అరెస్టులు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. ఇంకా అనేక కేసుల్లో అరెస్టులు లేవు. వాటిపై ఏం చేశారనేదీ చూడాలి. రాజీవ్‌నగర్‌లో కబ్జాపైనా ఫిర్యాదు చేశారు. దీనిపై ఇంకా స్పష్టత లేదు. మాజీ డిసిసి అధ్యక్షుడు పసుపులేటి మాలకొండయ్య కుమారులూ తమ భూమి వేరే సంస్థకు నకిలీ పత్రాలతో అమ్మేసిన ఉదంతంపైనా ఫిర్యాదులు చేశారు. దీనిపైనా చర్యలు ఇంకా కనిపించలేదు. మంగమ్మ కాలేజీ సమీపంలోని భూములు చాలా వరకూ ఇదే తరహాలో వివాదంలో ఉన్నాయి. ముక్తినూతలపాడు సమీపంలోనూ భూవివాదంలో నిందితులను అరెస్టు చేశారు. సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలోని భూములకు ఎసరుపెట్టారు. ఓ ఎఆర్‌ఎస్ అధికారి భూమికే ఎసరు పెట్టారు. ఇది రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీనిపై ఎలాంటి చర్యలున్నాయో స్పష్టత లేదు. ఇక ఈ నకిలీపత్రాలపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు ఉదాసీనత కూడా కొంపముంచింది. తమ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని యజమానులు రెవెన్యూ అధికారులను కలిసినప్పుడు సరిగా స్పందించలేదు. ఏది నకిలీ? ఏది ఒరిజినల్.? అనేది తేల్చకుండా వదిలేశారు. దీంతో ఇక్కడే వివాదాలకు జీజం పడింది. నకిలీవని తెలినా అధికారులు ఏ నిర్ణయం తీసుకోలేకపోయారు. దీంతో కోర్టులకు పలువురు వెళ్లాల్సి ఉంది. ఇక్కడే నకిలీ రాకెట్ తమ కార్యకలాపాలు విస్తరించడానికి అవకాశం ఏర్పడింది. రెండోది రిజిస్ట్రేషన్ శాఖ తప్పిదం తీవ్రంగా కనిపిస్తోంది. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు కొనుగోలుదారుడికి ఎలా సంక్రమించిందనే పరిశీలన చేయకుండానే రిజిస్టర్ చేశారు. పూర్వీకుల నుంచి వచ్చిందనో, లేక వీలునామాలు రాశారని సృష్టించిన బోగస్‌పత్రాలను ఆధారంగా గుడ్డిగానే రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ వ్యవహారంలో భారీగా ముడుపులు చేరడమే కారణమంటున్నారు. చాలా కేసుల్లో రిజిస్ట్రేషన్ శాఖ తప్పిదం ఉంది. లింకు డాక్యుమెంట్లు సరిగా పరిశీలించలేదు. రికార్డులను చూడకుండానే అనేక కేసుల్లో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇవన్నీ వివాదాలకు దారితీశాయి. నకిలీపత్రాలతోరిజిస్ట్రేషన్ చేయగానే దాన్ని కోర్టులో పెడుతున్నారు. వాటిపై విచారణలు కొనసాగుతున్నాయి. కోర్టు అనగానే ఎప్పటికి తేలుతుందో చెప్పలేని పరిస్థితి. కొన్ని కేసుల్లో ఇన్‌జక్షన్ ఆర్డర్లు ఇచ్చినా బాధితులు ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు. భూముల్లోకి వెళితే గొడవలు జరుగుతున్నాయి. కోర్టుల్లో ఉన్న కేసులకు సంబంధించిన బాధితులు కూడా సిట్‌ను కలిసి ఫిర్యాదులు చేస్తున్నారు. ఏదేమైనా సూత్రధారులపై పోలీసులు తమదైన శైలిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

నల్లగట్ల కోటయ్యకు నివాళి

ప్రజాశక్తి- ఒంగోలు

సిపిఎం కొప్పోలు శాఖ సభ్యుడు క్రామేడ్ నల్లగట్ల కోటయ్య సంస్మరణ సభ కొప్పోలు గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి. రమేష్, రైతు సంఘం జిల్లా నాయకుడు పెంట్యాల హనుమంతరావు, స్థానిక సిపిఎం నాయకులు బొడపాటి రాఘవరావు, జి. శ్రీనివాసరావు, శింగమనేని హనుమంతరావు, మధిర ఆదినారాయణ; గంగాడి నాగేశ్వరరావు, ఆవులమంద వెంకటయ్య,. వై. శ్రీనివాసరావు తదితరులు కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోటయ్య తుది శ్వాస వరకూ సిపిఎం సభ్యుడిగా కొనసాగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటయ్య మనుమడు శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కనిగిరి

జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపిపి దత్తులూరు ప్రకాశం కోరారు. మండల పరిధిలోని చిన్న ఇర్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లికార్జునరావు, ఇఒపిఆర్‌డది ఒంగోలు అన్నమ్మ, వైసిపి నాయకులు సంగు సుబ్బారెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **టంగుటూరు :** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఎలిపారు. మండల పరిధిలోని కందులూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ గతంలో మండల కేంద్రాలలో మాత్రమే వైద్య సేవలు అందించేవారని తెలిపారు. ప్రస్తుతం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతనే వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పలు విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు నిరుపేదలకు ఆరోగ్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను

శింగరాయకొండలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

కనిగిరిలో మాట్లాడుతున్న సత్యనారాయణ రెడ్డి

పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారిని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, గ్రామ సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, వైసిపి నాయకుడు ప్పలపాటి రామరాజు, సామాజిక సేవకుడు మన్నం వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి పి శ్యామ్ సుందర్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ సత్యవతి, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ అశోక్, డాక్టర్ అత్తంటి దివ్యశ్రీ, డాక్టర్ షేక్ రెహానా, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఎంసి చైర్మన్ షకీలా బుజ్జి కోరారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా షకీలా బుజ్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, వైద్యురాలు డాక్టర్ కిరణ్మయిచ పంచాయతీ కార్యదర్శి జెమీమా, నాయకులు మిల్లర్ బుజ్జి, రెహమాన్, హరీష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. 1**శింగరాయకొండ :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష



టంగుటూరులో డాక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

పథకాన్ని అమలు చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని బింగినపల్లి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని. కార్పొరేట్ వైద్యం పేద ప్రజల ఇంటి వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి, వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, సర్పంచి జెట్టి విజయలక్ష్మి, ఎంపిడిఒ షేక్ జమీఉల్లా, డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, డాక్టర్ చైతన్య కృష్ణ, డాక్టర్ ధీరజ్ కుమార్, ఆరోగ్య పరిరక్షకులు షేక్ మసూద్ అలీ పాల్గొన్నారు.

దర్శిలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్ షకీలా

పొలాల్లో నెర్రెలు..రైతుల్లో దిగులు

- నీరులేక ఎండుతున్న వరిపైరు
- కాపాడుకునేందుకు రైతుల అవస్థలు
- పెట్టుబడులు కూడా రావని ఆవేదన

ప్రజాశక్తి-రేపల్లె

వర్షాభావం కారణంగా తీరంలో వరి పైరు వాడుముఖం పడుతోంది. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరి పంటకు నీరు ఎంతో అవసరం. ఓవైపు వర్షాలు కురవకపోవడం, మరో వైపు ప్రాజెక్టుల నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా కాకపోవడంతో వరి పంట ఎండుతుంది. దీంతో వేలాది రుపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. చేసేది ఏమి లేక పంటపై ఆశలు వదులుకుంటున్నారు. సెప్టెంబరు 15నుంచి జిల్లాలో వర్షాలు కురవ లేదు. దీంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కొందరు ఆయిల్ ఇంజన్లు, మోటార్ల సాయంతో కాలువలు, చెరువుల నుంచి నీటిని తోడుకుని పంటకు మళ్లిస్తున్నారు. మరికొందరు వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు. వానాకాలంలో మూడు నెలల పాటు పుష్కలంగా కురవాల్సిఉంది. అయితే వర్షాలు అడపా దడపా తప్ప పట్టుమని పదిరోజులు కూడా కురవలేదు. మూడు నెలలుగా ఏరోజుకారోజు రైతన్న వర్షం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు. చివరకు వానలు పడకుండానే వర్షాకాలం ముగిసిపోయింది. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. కాలువల్లో నీరు కూడా అడుగంటిపోతుంది. ఇప్పటి వరకూ పంటను ఏదోలా కాపాడుకుంటూ వచ్చిన రైతన్న చేతికొచ్చిన పైరు ఎండిపోతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

నీరు లేక ఎండుతున్న వరి పైరు

కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి నియోజకర్గస్థాయిలో 42, 200 హెక్టార్లలో వరి సాగువుతోంది. రేపల్లె మండలంలో 10,678 హెక్టార్లలో, నగరంలో 10,200 హెక్టార్లు, నిజాంపట్నంలో 10,842 హెక్టార్లు, చెరుకుపల్లి మండలంలో 10,500 హెక్టార్లు వరిసాగవుతోంది. వేసవిని తలపించే ఎండలు, వర్షాభావం, పూర్తిస్థాయిలో సాగునీరు అందని కారణంగా రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో అత్యధికంగా వరి పంట ఎండుతోంది. పంట రక్షణకు వ్యవసాయ శాఖ సిబ్బంది పలు సూచనలు అందిస్తున్నప్పటికీ పది రోజుల వరకే అవి పనికొస్తాయని రైతులు చెబుతున్నారు. వారం రోజుల్లో వర్షం పడకపోతే పంట దక్కడం కష్టమేనని వారు వాపోతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడులు కూడా చేతికొచ్చే అవకాశం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ.20వేల వరకు వెచ్చించిన రైతులు పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. మోటార్లు ద్వారా చెరువులు, గెడ్డల నుంచి నీటిని తోడించుకొని వరి పంటకు మళ్లిస్తున్నారు. ఏదేమైనా ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షాలు సక్రమంగా కురవకపోగా నియోజకవర్గంలో ప్రాజెక్టుల నుంచి కూడా పూర్తిస్థాయిలో సాగునీరు అందని పరిస్థితి ఏర్పడింది. కాలువలు కూడా అధ్వానంగా ఉండడంతో శివారుకు నీరు అందడం లేదు. ప్రాజెక్టుల అభివద్ధి, మరమ్మతు పనులకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయడం లేదు. దీంతో ఈ ఏడాది పంట చేతికి వస్తుందో లేదోనని అన్నదాతలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువల ద్వారా సాగునీరందించి పంటలను కాపాడాలని రైతులు కోరారు.

పోస్టాఫీసు భవనం నిర్మించేదెప్పుడు..?

- స్థలం కేటాయించినా నిర్మాణానికి నోచుకోలేదు
- అద్దె భవనంలో విధుల నిర్వహణ
- ప్రభుత్వాలు మారినా భవన నిర్మాణ ఆలోచన లేదు

అద్దె భవనంలో నిర్వహిస్తున్న పోస్టాఫీసు

పోస్టాఫీసు భవనానికి కేటాయించిన స్థలం ఇదే..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో సబ్ పోస్టాఫీసు భవన నిర్మాణానికి 23 ఏళ్ల క్రితం స్థలం కేటాయించినా ఇప్పటికీ స్వంత భవనం నిర్మాణానికి నోచుకోకపోవడం విచిత్రంగా ఉంది. స్వర్గీయ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నరసరావుపేట పార్లమెంట్ సభ్యునిగా పని చేసిన సమయంలో ఈప్రాంత ప్రజల కోరిక మేరకు రెవెన్యూ పరిధిలో ఉన్న 10 సెంట్ల స్థలాన్ని పోస్టాఫీసు భవన నిర్మాణానికై కేటాయిస్తూ రెవెన్యూ అధికారులు పట్టాను కూడా మంజూరు చేశారు. ఇప్పటి వరకూ ఐదు ప్రభుత్వాలు మారినా ఇక్కడ భవనాన్ని నిర్మించాలనే ఆలోచన ఎవ్వరికీ కలుగకపోవడం విశేషం. యర్రగొండపాలెం పట్టణంలోని కన్యాకా పరమేశ్వరి దేవాలయం సమీపంలో గతంలో బందెల దొడ్డిగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పోస్టాఫీసు భవనానికి కేటాయించారు. అయినా నిర్మాణం చేపట్టక పోవడంతో దశాబ్దాలుగా యర్రగొండపాలెం పట్టణంలో పోస్టాఫీసు, పోస్టుమాస్టర్ వసతి గృహానికి ప్రభుత్వం నెలనెలా వేల రూపాయల అద్దె చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ భవనాలు ఒక్కొక్కటిగా నిర్మాణాలు జరిగితే అభివృద్ధి కనబడుతుందనే విషయం పాలకులకు తెలిసినా నాయకుల నుంచి ఏ మాత్రం ఒత్తిడి లేకపోవడంతో కేటాయించిన ప్రభుత్వ స్థలాలు నిర్మాణానికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. దీంతో ప్రయివేటు ఇరుకు గదిలో ప్రస్తుత పోస్టాఫీసు మగ్గుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం యర్రగొండపాలెంలో పోస్టాఫీసు భవనాన్ని నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మృతి చెందిన బాల నాసర్

కారు, బైక్ ఢీ, యువకుడు మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని రాజుపాలెం సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఎదురెదురుగా వస్తున్న కారు, మోటారు సైకిల్ ఢీ కొనడంతో కామిశెట్టి బాల నాసర్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. అతనిది రాజుపాలెం గ్రామం. మోటారు సైకిల్‌పై త్రిపురాంతకం వస్తుండగా వినుకొండ నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకులు ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉదయకుమార్

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి ఊళ్లపాలెం రోడ్డు జగనన్న కాలనీ వద్ద రెండు మోటార్స్ సైకిళ్ల ఢీ కొని ఒక వ్యక్తి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయాలు అయ్యింది. బింగినపల్లి గ్రామానికి చెందిన పారాబత్తిన ఉదయ్‌కుమార్(22) బింగినపల్లి నుంచి శింగరాయకొండకు మోటార్ సైకిల్ పై వస్తూ వేగంగా వచ్చి జగనన్న కాలనీ నుంచి వస్తున్న మోటార్ సైకిల్‌ని సోమరాజు పల్లి నివాసి బొడ్డు రవీంద్రను ఢీ కొట్టాడు. దీంతో రోడ్డు మీద పడి తలకు గాయాలయ్యాయి. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. బొడ్డు రవీంద్రకు గాయాలై కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. మృతుని అన్న పారాబత్తిన రాజు ఫిర్యాదు మేరకు శింగరాయకొండ ఎస్ఐ షేక్ మహబూబ్ బాషా గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు హోటళ్లలో రూ.1.20లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్లో గల నక్షత్ర, మినర్వా హోటళ్లలో చోరీ జరిగిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకోగా గురువారం ఉదయం గుర్తించడం జరిగింది. హోటల్ వెనుక నుంచి దుండగుడు ప్రవేశించి రూ.1.20 లక్షల నగదును అపహరించుకుని వెళ్లినట్లు హోటల్ నిర్వాహకులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ ప్రాంతంలో అమర్చిన సిసి కెమెరాల పుటేజీని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

మరమ్మతులకు గురైన రోడ్డు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఈ చిత్రంలో కనిపిస్తున్న ఈ గుంతల రోడ్డులో నిత్యం ఆరు గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం తిరుగుతుంటారంటే నమ్మశక్యంగా లేదుకదూ.. కాని ఇది సత్యం. యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల-గుర్రపుశాల-గంజివారిపల్లె వెళ్లే మార్గాన ఉన్న రోడ్డు దుస్థితి ఇది. 10 కి.మీ పొడవు ఉన్న ఈ రోడ్డును బాగు చేయమని పాలకులు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించి విసిగివేశారిపోయామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి తారు రోడ్డు అన్న ఆనవాలు కూడా మట్టి రోడ్డులా మారిపోయింది. ఇలా గుంతలమయమై ఉన్న రోడ్డున ప్రయాణం సాగించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు వాహనచోదకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా గుంతలమయమై ఉన్న రోడ్డు మీద వాహనాలు నడపడం వల్ల తరచూ తమ వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, ఒకానొక సమయంలో గుంతల్లో పడి చిన్న పాటి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు దృష్టి పెట్టి గుంతలైన పూడ్చి కనీస మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు

- బాలికపై అత్యాచారయత్నం
- పోలీసుల అదుపులో టీచర్

ప్రజాశక్తి-బాపట్ల

విద్యా బుద్ధులు నేర్పుతూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాల్సిన ఉపాధ్యాయుడు పాఠశాలలో చదివే మైనర్ బాలికపై కన్నేసిన నీచపు చర్యకు పాల్పడిన సంఘటన బాపట్ల పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన 58ఏళ్ల ఉపాధ్యాయుడు సి.రామచంద్రరావు పట్టణంలో భీమావారిపాలెంలో అద్దెకు ఉంటూ బాపట్ల పట్టణం 8వ వార్డు మల్లికార్జున బృందావనం పురపాలక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆ ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక అదే పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. భోజనం విరామ సమయంలో పాఠశాలలో కీచక ప్రధాన ఉపాధ్యాయుడు మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పట్టణ పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడ్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఇలాంటి ఉపాధ్యాయుడిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పోలీసులను కోరారు. ఈ ఘటనపై పట్టణ సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఘటనలో దర్యాప్తు చట్టం కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.

మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మేలురకపు విత్తనాలు, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'రబీ పంటలో సాగు మెళకువలు'పై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎనవివి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు సరైన సమయంలో సాంకేతిక సలహాలను అందించాలన్నారు. దర్శి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.ప్రమీలారాణి మాట్లాడుతూ వివిధ పంటలలో రసాయనాలు ఉపయోగించి తక్కువ ఖర్చుతో సమర్ధవంతంగా కలుపును నివారించవచ్చన్నారు. శాస్త్రవేత్త టి.వెంకటేశ్వర రెడ్డి రబీలో సాగు చేసే పంటలైన శనగ, మినుముకు సంబంధించి అనువైన కొత్త వంగడాలపై శిక్షణ ఇచ్చారు. కెవికె శాస్త్ర వేత్త ఎం.జాహ్నవి మాట్లాడుతూ రబీ కాలంలో సాగు చేసే ప్రధాన పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ళకు సంబంధించి నివారణ చర్యలను వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు మాట్లాడుతూ ఈ-పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.నిర్మల కుమారి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల నుంచి నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు, సింగరాయకొండ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని 11 మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు, 10 మంది వ్యవసాయ, విస్తరణ అధికారులు, 170 మంది రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామదర్శినిని విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గ్రామ దర్శిని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని అమలు చేయడానికి మొదటి విడత 70 మంది అధికారులను గ్రామ దర్శిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామ దర్శిని స్పెషల్ ఆఫీసర్లు ప్రతి గ్రామ పంచాయతీని సందర్శించాలన్నారు. గ్రామ పంచాయతీ లో ఉన్న ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి నివేదికను తయారు చేసి వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. గ్రామ దర్శిని స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో ఉన్న సమస్యలను కనీసం రెండింటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సి.పి.ఓ భరత్ కుమార్,డి.పి.ఓ దాసరి రాంబాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ రావు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి రాజ్ దిబోరా తదితరులు పాల్గొన్నారు.

సిట్‌లో దిశ, ఎస్‌సి, ఎస్‌టి, డిఎస్‌పిలను చేర్చాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ స్టాంపులు, పత్రాల భూ స్కాం దర్యాప్తు(సిట్) బృందంలో దిశ, ఎస్‌సి, ఎస్‌టి డిఎస్‌పిలను చేర్చాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిట్ ఏర్పడి 16 రోజులు అయిందని, 16 కేసుల్లో కేవలం 20 మందిని మాత్రమే అరెస్ట్ చేశారన్నారు. ఇందులో కూడా డికె పట్టాలు తయారు చేశారనే ఆరోపణలతో మాల, మాదిగలపై కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి బాలినేని ఆరోపించినట్లు వైఎస్సార్ పార్టీ నాయకులు, ప్రధాన అనుచరులను సిట్ అరెస్ట్ చేసినట్లు లేదన్నారు. భూకుంభకోణాలు జరిపి కొట్లాది రూపాయలు స్కాం చేసిన వైసిపి ల్యాండ్ మాఫియాపై కేసులు పెట్టించడంలో ప్రతిపక్షమైన టిడిపి వైఫల్యం చెందిందన్నారు. ఈ విషయంలో జనసేన కొంచెం మెరుగుగా వ్యవహరించిందన్నారు. సిట్‌లో ఫిర్యాదు చేసిన భూ బాధితులకు ఎస్‌పి గ్రీవెన్స్ సెల్ ఇచ్చినట్లు రశీదులు ఇవ్వాలన్నారు. సిట్ దర్యాప్తుకు సహకరించని వారిని కూడా సిట్ అరెస్ట్ చేయాలన్నారు.

పోలీసు స్టేషన్ పనితీరు వివరిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

పోలీసులంటే ప్రజాసేవకులు

ప్రజాశక్తి - పంగులూరు

పోలీసులంటే ప్రజాసేవకులని, అరాచక శక్తులను అదుపులోకి తీసుకొని, ప్రజలకు సుఖశాంతులు అందించడమే బాధ్యతని రేణింగవరం ఎస్సై తిరుపతిరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎస్పీ వకూల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పోలీస్ స్టేషన్ ద్వారా ప్రజలకు విస్తారమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సేవలకు గుర్తుగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు ప్రతి ఏటా ప్రత్యేకంగా జరుపుతున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్ సిబ్బంది విధులు గురించి విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు రేణింగవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా గుండె పరీక్షలు

ప్రజాశక్తి - కొల్లూరు

టి కృష్ణమోహన్

మండలంలోని తోకలవాని పాలెం పంచాయతీలో విజయవాడ హెల్ప్ హాస్పటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా బీపీ, ఈసీజీ, గుండె స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు సర్పంచి టి కృష్ణ మోహన్ తెలిపారు. గుండె నొప్పి, ఆయాసం, గుండె దడ, గుండె మంట, ఎక్కువ కాలం బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వాళ్ల పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గుండె జబ్బులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలకు కంప్యూటర్ బహుకరిస్తున్న విద్యార్థులు

పాఠశాలకు విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని వలపర్ల జడ్పీ హై స్కూల్‌లో 10వ తరగతి ఉత్తీర్ణులైన 14 మంది 2022-23బ్యాచ్‌కి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం నిర్మల రూబెన్, ఉపాధ్యాయుల కృషితో ట్రిపుల్ ఐటిలో అత్యధిక సీట్లు సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తమ పాఠశాలకు గుర్తింపు తెచ్చారు. ఈ క్రమంలో ప్రతిష్టాత్మకమైన ట్రిపిల్ ఐటీలో సీట్లు సాధించిన 14మంది విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు విలువైన కంప్యూటర్‌తో పాటు 50కుర్చీలను పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం అభినందించారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించిన పాలపర్తి పల్లవికి రాజమండ్రి వికాస్ ట్రస్ట్ ప్రతినిధులు ఇంటర్ టెక్స్ట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు గ్యార్మీ జెండా ఊరేగింపు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గార్మీ నెలలో వచ్చే శుక్రవారం కావటంతో నేడు ఇంకొల్లులో గ్యార్మీ పండుగ చేస్తున్నట్లు పఠాన్ నానా బుడా తెలిపారు. సాయంత్రం రామకృష్ణ థియేటర్ వెనుక తన ఇంటి నుండి జెండా ఊరే గింపు జరుగు తుందన్నారు. జెండా చెట్టు వద్ద గంధమహోత్సవం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జగనన్న సురక్షతో ఇంటివద్దకే వైద్యం

సురక్ష వైద్య కిట్లు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఉన్నత శ్రేణి విద్య, వైద్యం నిరుపేదలకు సైతం అందాలనే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వైసీపీ ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని ఏల్చూరు-1 సచివాలయ పరిధిలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గురు వారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను ఆయన ప్రారంభించారు. నాడు, నేడు ద్వారా పాఠశాలకు కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించారని అన్నారు. వైద్యశాలలోను కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించారని అన్నారు. ప్రభుత్వ పరిపాలనను గ్రామ, వార్డు, సచివాలయాల వ్యవస్థ ద్వారా పేదలకు అందుబాటులోకి తేవడంతో పాటు విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అందరికీ వైద్యం అందుబాటులోకి తీసు కొచ్చేందుకు ఫ్యామిలీ డాక్టర్ ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని రెండు విడతలుగా జల్లెడ పట్టి చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సురక్ష కార్యక్రమం తీసు కున్నట్లు తెలిపారు. అనంతరం మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి మందా సూరి బాబు, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, డి గాలెయ్య, బొల్లినేని రామకృష్ణ, నాగభోతు రామాంజనేయులు పాల్గొన్నారు.

రేపల్లె : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఆర్‌డిఓ హేల షారోన్ అన్నారు. పట్టణంలోని అయోవా హైస్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, వైద్య సేవల కోసం వస్తున్న ప్రజలకు అందిస్తున్న మందులు, ఇతర సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు అందరూ నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనేది సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయం అన్నారు. ఏ ఒక్కరు అనారోగ్యంతో బాద పడకూడదనే మంచి మనస్సుతో వైద్యులు ప్రజల వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ క్రింద వైద్య మెరుగైన వైద్యం చేయిస్తామని అన్నారు. ఆరోగ్య సురక్షా సేవలు ఉపయోగించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు మల్లిఖార్జునరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారధి పాల్గొన్నారు.

వైద్యశిభిరం పరిశీలిస్తున్న ఆర్‌డిఒ హేలషారోన్

మందుల కిట్టు అందజేస్తున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

చీరాల : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్లు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. అన్ని రకాల వైద్య సేవలను సిఎం వైఎస్ జగన్ అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. పేరాల ముత్యాలపేటలోని మహాలక్ష్మి చెట్టు వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది అన్నారు. వైద్య పరీక్షలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు హాస్పిటల్స్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు స్వాతి హాజరయ్యారు.

దేశ నేతల చిత్రపటాలు బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన అమర వీరులు, సంఘ సంస్కర్తలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు విద్యార్థులు చిన్నతనం నుంచి తెలుసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పేరిరెడ్డి సూచించారు. మండలంలోని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి శిఖాకొల్లి కాశి పాఠశాలకు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు, సంఘసంస్కర్తలు, స్వాతంత్ర సమరయోధుల ఫ్రేములతో కూడిన చిత్రపటాలను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా శిఖాకొల్లి కాశి కుటుంబ సభ్యులను అభినందించారు. సుమారు రూ.20వేల విలువైన జాతీయ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్తల ఫోటో ఫ్రేమ్లను అందించినందుకు అభినందించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికప్పుడు గుర్తు తెచ్చుకోవాలని కోరారు.

జాతీయ నేతల చిత్రపటాలు బహుకరించిన పూర్వవిద్యార్థి

సమాజంలో మార్పు తీసుకురావడానికి, సమాజంను చైతన్యం చేయడానికి కృషి చేసిన సంఘ సంస్కర్తల జీవిత చరిత్రలు విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పర్వతనేని పావని, భవనం శివలీల, పెంట్యాల పావని, అంబటి సురేష్, వసంత రఘుబాబు, సిహెచ్ శ్రీవిద్యలక్ష్మి, పెండ్యాల రాధిక, గోపిదేశి ఆదినారాయణ, వరికల్లు బ్రహ్మయ్య, కంభాలపాటి నరసయ్య పాల్గొన్నారు.

యువజన అధ్యక్షులుగా వెంకట్రావు

ప్రజాశక్తి - నిజాంపట్నం

కొనికి వెంకట్రావు

బీసీ సంక్షేమ సంఘం రేపల్లె నియోజకవర్గ యువజన అధ్యక్షులుగా నిజాంపట్నం మండలానికి చెందిన కొనికి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు గుంటూరులో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో వెంకట్రావుకు ఏపీ బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ నియామక పత్రంను అందజేశారు. బీసీల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. బీసీల హక్కుల సాధనకు పోరాడతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకట్రావు నియామకం పట్ల బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

భూసార పరీక్షల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, నీటి పరీక్షల కేంద్రాన్ని రోటరీ మాజీ గవర్నర్ తేళ్ల రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న గ్రామమైన పంగులూరులో రోటరీ సేవలు విస్తారంగా జరుగుతున్నాయని అన్నారు. అందుకు రోటరీ క్లబ్ సభ్యులతో పాటు గ్రామస్తులు, పెద్దల సహకారం ఎంతో ఉందని చెప్పారు. భూసార పరీక్షలు, నీటి పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు రోటరీ మాజీ అధ్యక్షుడు పెంట్యాల జగదీశ్వరరావు ఆర్థిక సహకారం అందించడం, కుటుంబ సభ్యులు సహకరించటం ఎంతో అభినందనీయమన్నారు. మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో భూసార పరీక్షలు కీలకమైనవని అన్నారు. అలాంటి పరీక్షల కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం వలన ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగమని అన్నారు. పేదలకు అనేక రకాలుగా సేవలు అందించడంతోపాటు రైతాంగానికి కూడా ఉపయోగపడే పనులు చేయడం పట్ల క్లబ్ సభ్యులను అభినందించారు. పరీక్షల కేంద్రాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రొటేరియన్‌లు అన్నే రత్న ప్రభాకర్, శివన్నారాయణ, కొల్లా సింగారావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రోటరీ మాజీ అధ్యక్షులు పెండ్యాల జగదీశ్వరరావు, నాగాలాండ్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ, గుర్రం ఆంజనేయులు, చిలుకూరి వీరరాఘవయ్య, ఇమ్మడిశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

భూసార పరీక్షల కేంద్రం ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఈ క్రాపు జాబితా చూసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

ఎఒ సునీత

ఈ నెల 27నుండి ఈ క్రాప్ నమోదు జాబితాలను ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ఉంచనున్నట్లు వేమూరు ఎఒ సునీత తెలిపారు. రైతులు పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఏడాది కరెక్ట్ సీజన్లో రైతులు సాగుచేసిన 16వేల ఎకరాల్లో ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ జాబితా మూడు రోజులపాటు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతులు జాబితాను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ అసిస్టెంట్లను కలిసి నమోదు చేయించుకోవాలని అన్నారు. తుది జాబితా పూర్తయిన అనంతరం ఎలాంటి మార్పు చేర్పులు చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. రైతుల గమనించి ఈ జాబితాలో సరిచూసుకోవాలని ఆమె కోరారు. రైతులు, కౌలు రైతులకు ఈ క్రాపు నమోదు అన్ని విధాల ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అశ్రద్ధ చేయకుండా సరిచూసుకోవాలని కోరారు.

మంత్రులను ప్రతి చోటా నిలదీయాలి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు ఎమ్మెస్.రాజు

ప్రజాశక్తి-పొదిలి

మాట్లాడుతున్న ఎమ్మెస్ రాజు

వైసిపి సామాజిక సాధికారిక బస్సు యాత్ర పేరుతో వచ్చే మంత్రులను ప్రతి చోటా బీసీలు, ఎస్సీలు, మైనారిటీలు నిలదీయాలని తెలుగుదేశం పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు పిలుపునిచ్చారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం 'నేను సైతం'లో భాగంగా ఎంఎస్ రాజు చేపట్టిన "ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సాయి బాలాజీ కళ్యాణమండపంలో దళితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెస్ రాజు మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలు, మైనారిటీలు మరియు ఎస్సీలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. అప్పుడు కనీసం మాట్లాడని ఈ బీసీ, మైనారిటీ, దళిత మంత్రులు ఇప్పుడు అదే వైసిపి సామాజిక సాధికారత బస్సు యాత్ర పేరుతో జరిగే యాత్రలకు రావడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు నాయుడు గత 45 సంవత్సరాల ప్రజా జీవితంలో ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారని ఏ రోజూ చిన్న తప్పు చేయని ఆయనని అక్రమ కేసుల్లో ఇరికించి రాజమండ్రి జైల్లో బంధించి ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తు ఎరిగి వచ్చే ఎన్నికల్లో కపట వైసిపి పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. ముందుగా కనిగిరి నుండి వస్తున్న ఈ యాత్రకు ప్రకాశం జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు చుండి శ్యామ్ ఆధ్వర్యంలో మార్కాపురం అడ్డరోడ్డు వద్ద ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటూరి వెంకటనారాయణబాబు, కాటూరి నారాయణప్రతాప్, గునుపూడి భాస్కర్, జ్యోతిమల్లికార్జున, నాగేశ్వరావు, ఎస్‌కె రసూల్, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఈ-పంట నమోదును సరిచూసుకోవాలి

వ్యవసాయాధికారి జైనులాబ్దిన్

ప్రజాశక్తి-పొదిలి

ఈ-పంట నమోదు వివరాలు చూపుతున్న ఏవో

2023 ఖరీఫ్ సీజన్‌కు గానూ పంటలు వేసిన రైతులు తాము నమోదు చేసిన ఈ-పంట నమోదు వివరాలను సరిచూసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్‌కె. జైనులాబ్దిన్ అన్నారు. గురువారం మండలంలోని కొండాయపాలెంలో రైతుభరోసా కేంద్రంలో రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదులో పొందుపరచిన వివరాలను రైతుల వారీగా వివరించారు. తాము నమోదు చేసిన పంటలను సామాజిక తనిఖీ కోసం ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఆర్‌బికెలలో ఉన్న ఈ-పంట వివరాలను సరిచూసుకుని ఏమైనా పొరపాట్లు ఉన్నట్లుయితే తమ దృష్టికి తీసుకువస్తే సరిచేస్తామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో మండలంలో 7724 మంది రైతులకు 24330.44 హెక్టార్లలో పంటలు వేసినట్లు తెలిపారు. రైతులకు ఇకెవైసి చేసి ఈ-క్రాప్ నమోదు చేసినట్లు వివరించారు. వాటిలో 7125 మంది రైతులు 20171.4 హెక్టార్లలో కంది పంటకు, 1108 మంది రైతులకు 1736.1 హెక్టార్లలో సజ్జ పంట, 833మందికి 1651.07 హెక్టార్ల మిర్చితో పాటు మొత్తంగా 33 రకాల పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసినట్లు వివరించారు. రైతు భరోసా కేంద్రాలలోని వివరాలను పరిశీలించి రైతులు తమకు చెందిన నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి రక్ష

కొండపి ఏఎంసి చైర్మన్ గొగినేని

ప్రజాశక్తి-కొండపి

మందుల కిట్టు అందజేస్తున్న శారద వెంకటేశ్వర్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తుందని కొండపి ఏయంసి చైర్మన్ గొగినేని శారద వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వైద్యపరీక్షలు చేయించుకొని క్యాంపులో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై డాక్టర్లతో చర్చించారు. స్వయంగా ప్రజలను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో ఏయంసి చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఇంటి వద్దనే నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో 324 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి.. మందులు అందజేశారు. కార్యక్రమంలో చింతల ఎక్స్‌పోర్టు అదినేత చింతల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు చింతల సుబ్బారావు, పొన్నం హరిబాబు, డాక్టర్లు ఐ.ప్రియాంక, ఏ.లీనా రాఫెల్, సి.కీర్తి, యస్.నిఖిల్‌దీఫ్ పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

- రైతులను వెంటనే ఆదుకోవాలి - రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-కొండపి

పంటలను పరిశీలిస్తున్న సంఘాల నాయకులు

కరువు నివారణ చర్యలు చేపట్టాలని రైతుసంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు పమిడి వెంకటరావు, వి.బాలకోటయ్య, కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొండపి మండలంలోని రేగలగడ్డపాలెం, పెరిదేపి, కొండపిలోని పంట పొలాలను, నారు మడులను వారు పరిశీలించారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో విస్తృతంగా కురవాల్సిన వర్షాలు కనీసంగా కూడా లేనందున ఏ పంట వేయటానికీ రైతులు సిద్ధంగా లేరని తెలిపారు. ఈ పాటికే వేసిన కంది, పత్తి, మిర్చి, పొగాకు లాంటి పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. వేలాది ఎకరాల్లో ఇప్పటికే వేయాల్సిన పొగాకు సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇంతవరకు మొదలే పెట్టలేదన్నారు. కొండపి పొగాకు బోర్డు పరిధిలో సుమారు 475 ఎకరాలలో పొగాకు నారుమడులు ఏర్పాటుచేశారని, అందులో ఒక్క పెరిదేపిలో 150 ఎకరాల్లో పొగనారు దొడ్లు వేశారని, ఎకరాకు రూ.రెండు లక్షలకు పైగా ఖర్చు పెట్టారని పొగనాట్లు వెయ్యనందున ఈ నారుమడులంతా వృథా అయిపోతున్నాయని తెలిపారు. నారుమడులు పెట్టిన రైతులంతా పేద రైతులు, సన్నకారు రైతులని, సామాజికంగా దళితులు, బలహీనవర్గాలని తెలిపారు. ఇప్పటికే నారు అమ్ముడుపోక అందులో పనిచేసిన కూలీలకు వేతనాలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

ప్రభుత్వం పశుగ్రాసాన్ని సరఫరా చేయాలి

ప్రభుత్వం వరి వేయవద్దని నిర్ణయించడంతో వరి పంట వేయనందున పశుగ్రాసం సమస్య తీవ్రంగా ముందుకు వచ్చిందన్నారు. తక్షణమే ప్రభుత్వం పూనుకొని పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ముసిలో ఉన్న నీటితో ఈ పాటికే కొద్దిపాటి పంటలకు ఉపయోగించుకున్నారని, ప్రస్తుతం తాగునీరు, వాడుకునే నీరు కూడా సమస్యగా మారుతోందన్నారు.

ముసికి ఒక టిఎంసి నీటిని వదలాలి

ప్రస్తుతం వర్షాలు లేనందున ముసిపరివాహక ప్రాంతాల వారు పంటలు, తాగునీటి సమస్య నుంచి బయటపడేందుకు ప్రభుత్వం వెంటనే 1టిఎంసి నీటిని వదలాలని నేతలు డిమాండ్ చేశారు. ముసి నది పరివాహన ప్రాంతంలో 45 గ్రామాలు ఉన్నాయని, ఒక టిఎంసి సాగర్ నీటిని ముసికి వదలడం ద్వారా వేలాది ఎకరాలు సాగుచేసుకోవచ్చునని చెప్పారు. లక్షల మందికి తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. మరో వైపు ముమ్మరంగా వ్యవసాయ పనులు ఉండాల్సిన పరిస్థితిలో పనులు లేక గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు అనే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు కుటుంబానికి 25 కెజీలు చొప్పున బియ్యాన్ని, నిత్యవసర వస్తువుల్ని అందజేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి మస్తాన్, మండల నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, రైతు సంఘం నాయకులు ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, ఎం.పెద్దపేతురు, కౌలు రైతు సంఘం నాయకులు మల్లెల కొండయ్య పాల్గొన్నారు.

దారపనేనికి పరామర్శిస్తున్న బైరెడ్డి

దారపనేనికి బైరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి గురువారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూ ఎంతో సుదీర్ఘ కాలంగా ఒకరినొకరు కలిసిమెలిసి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొంటూ ఉన్నామన్నారు. ఇటీవల దారపనేని అస్వస్థతకు గురికావడం తనను కలచివేసిందని చెప్పారు. ఆయన వెంట శ్రీరామ్ శ్రీనివాసరావు, అంబాల శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని అనకర్లపూడికి చెందిన దేవర శ్రీరాములు మనవడు, మనవరాలి ఓణీల, పంచకట్టు కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమం కొండపిలోని కామేపల్లి రోడ్డులో ఉన్న సీతారామ కళ్యాణమండపంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏయంసి చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ ఉపాద్యక్షులు గొర్రెపాటి రామయ్యచౌదరి, రాష్ట్ర నాయకులు కె.వసంతరావు, మండల పార్టీ అధ్యక్షులు బి.యలమందనాయుడు, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, దామా మురళి, ఈదర కిరణ్ పాల్గొన్నారు.

'కమలా' కళాశాలలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న సిఐ భీమానాయక్

మార్కాపురం పట్టణంలోని స్థానిక కమలా జూనియర్ కళాశాలలో గురువారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా కమలా విద్యా సంస్థల కరస్పాండెంట్ పెనుగొండ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ సహకారంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సిఐ భీమానాయక్, ఎస్‌ఐ కోటేశ్వరరావు, పోలీసు సిబ్బందితో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిఐ భీమానాయక్ మాట్లాడుతూ ఎస్పీ మల్లికగర్గ్ ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి నేతత్వంలో 'ప్రొటెక్షన్ ఆఫ్ వుమెన్ అండ్ చిల్డ్రన్ ఫేస్ టూ సెక్సువల్ అబ్యూస్ ఇన్ రోల్ ఆఫ్ చిల్డ్రన్' అనే అంశంపై డివిజన్ లోని అన్ని పాఠశాలలు, కళాశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని, డివిజన్ పరిధిలో, జిల్లా పరిధిలో విజేతలను ప్రకటిస్తామని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాంపు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ప్రజలు విరివిగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

అంగన్‌వాడీ పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి-పొదిలి

బీరువాను బహూకరిస్తున్న గునుపూడి భాస్కర్ దంపతులు

స్థానిక పొదిలమ్మ కాలనీలోని అంగన్‌వాడీ పాఠశాలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఎంపిటిసి మాధవి దంపతులు బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ దంపతులు పాఠశాలను సందర్శించి.. కాసేపు పిల్లలతో సరదాగా గడిపారు. అంగన్‌వాడీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దాతృత్వం చాటుకున్న గునుపూడి కుటుంబం భవిష్యత్తులో మరెంతో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ జిలాని భాష, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు దివ్య మురళి, పొదిలి పట్టణ యూత్ అధ్యక్షులు కేవీ నారాయణ, అంగన్వాడీ సూపర్ వైజర్ సుభాషిని, టీచర్ షేక్ బిబి ఫాతిమా, ఆయా తిరుపతమ్మ పాల్గొన్నారు.

వరిపంట పరిశీలిస్తున్న ఎఒ టి బాలాజీ గంగాధర్

నీటి ఎద్దడిని తట్టుకునేందుకు సూచన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలో వరి సాగు చేస్తున్న రైతులు వరి పైరు పొట్ట, చిరు పొట్ట దశలో ఉన్న పొలాలకు లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున 19:19:19 ఎరువును కలిపి పిచికారి చేయాలని ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. దీనివలన వరిపైరు నీటి ఎద్దడిని తట్టుకుంటుందని తెలిపారు. అయితే వరి పైరు సుంకు దశలో ఉన్నట్లయితే ఎరువును పిచికారి చేయరాదని సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని ఆరుంబాక, గుల్లపల్లి గ్రామాలను సందర్శించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి ప్రియాంక పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి స్పందన

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్డీవో హేల షారోన్

జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం శుక్రవారం పట్టణం లోని సీతా రామ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ హేల షారోన్ తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజక హెడ్ క్వార్టర్‌లో స్పందన కార్యక్రమం ఏర్పా చేసినట్లు చెప్పారు. మండలంలోని ప్రజలు జిల్లా కేంద్రాల వరకు వెళ్లకుండా ప్రభుత్వం అధికారులనే మండలాలకు వచ్చే విధంగా ఈ కార్యక్రామాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. స్పందనలో కలెక్టర్‌తో పాటు అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొంటారని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యలుంటే కలెక్టర్ సమక్షంలో అర్జీలు అందజేయాలని సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్యే మస్తాన్‌వలి

మతతత్వ రాజకీయాలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - బాపట్ల

దేశ వ్యాప్తంగా బిజెపి చేస్తున్న మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, మాజీ ఎంఎల్ఎ ఎస్‌కె మస్తాన్‌వలి కోరారు. బాపట్ల కాంగ్రెస్ అధ్యక్షులు డి దేవరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్లో గురువారం నిర్వహించిన బీసీ కులగణనపై బిజెపి మతతత్వ వాదనను తిప్పి కొట్టాలనే అంశంపై జరిగిన చర్చ వేదికలో ఆయన మాట్లాడారు. మతతత్వాన్ని రెచ్చగొట్టే ధోరణి కేంద్రంలోని బిజెపి అలంబిస్తుందని అన్నారు. బిజెపి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ బిజెపి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజల సొమ్మును కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కేంద్రంలో బిజెపి పాలనకు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మంగళగిరి ఇంచార్జ్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతా బాబురావు, మైనార్టీ నాయకులు పఠాన్ రాజేష్, దండు రేణుక, మాజీ కౌన్సిలర్లు నక్కల రాంబాబు, బక్కా రోశయ్య, ఇస్సాక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగునీటి కోసం..

పోలీసు స్టేషన్ మెట్లెక్కిన రైతులు

- ఎగువ రైతులు ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడేస్తున్నారని ఫిర్యాదు
- దిగువ పొలాల్లో వరి పైరు ఎండిపోతోందని ఆవేదన

ప్రజాశక్తి - బాపట్ల

సాగునీటి కోసం రైతుల మధ్య వివాదాలు రేగుతున్నాయి. ఎగువ రైతులు నీటిని వాడుకుని దిగువ రైతులకు అన్యాయం చేస్తున్నారంటూ రైతులు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కారు. రైతుల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. వరి పొలాలకు నీరు అందించాలని కంకటపాలెం, నర్సాయపాలెం రైతులు గురువారం బాపట్ల రూరల్ పోలీసులను ఆశ్రయించారు. నెల రోజులుగా వరి పొలాలకు నీరు అందడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. అనేకసార్లు ఇరిగేషన్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. బాపట్లలో అసలు ఇరిగేషన్ శాఖ ఉందో లేదో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. వ్యవసాయ పనులకు ముందు సాగునీరు అందిస్తాం, నాట్లు వేసుకోండని చెప్పారని తెలిపారు. ప్రస్తుతం నీటి సంగతి ఏంటని అడిగితే కాలువలపై పర్యవేక్షణకు రావడమే మానేశారని తెలిపారు. కంకటపాలెం, నర్సాయపాలెం పొలాలకు పంట నీరు అందించే పాపయ్య కాల్వకు రైతుల మీద ఎకరానికి రూ.వంద రైతుల వద్ద నుండి వసూలు చేసి మరమ్మత్తులు చేయించామని తెలిపారు. నీరు విడుదల చేసి వారాబంధి విధానంతో పొలాలకు నీరు పెట్టుకోవాలని కలెక్టర్ సూచిస్తున్నారని గుర్తు చేశారు. కాలువల ద్వారా వస్తున్న నీటిని కాలువ కట్టదరి పొలాల రైతులు వారాబందీ విధానానికి గండి కొట్టి మోటార్లు పెట్టుకుని దిగువ పొలాలకు నీటిని రానీయకుండా ఎగువ పొలాలకు నీరు పెట్టుకుంటున్నారని దిగువ పొలాల రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించాలని బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాలరెడ్డికి విన్నవించుకున్నారు. ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి అక్కడ సాగునీటి సమస్యను వివాదాలు లేకుండా పరిష్కరించేందుకు అవసరమైతే తన సిబ్బందిని పంపుతామని సిఐ వేణుగోపాలరెడ్డి రైతులకు చెప్పి పంపారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు కొమ్మమూరు పరివాహక పంట కాలువలను పర్యవేక్షించాలని కోరారు. వారాబంది విధానాన్ని పటిష్టంగా అమలు చేసి ఎండిపోతున్న వరి పైరుకు ప్రాణం పోయాలని రైతులు కోరుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రైతుల్లో సాధుబాబు, చెల్లి బుజ్జి, ముప్వ శ్రీను, యార్లగడ్డ అప్పారావు, మీరయ్య, రమణబాబు, నరసాయపాలెం, కంకటపాలెం రైతులు ఉన్నారు.

దళితుల భూములు పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

దళితుల భూములు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

తూర్పు కొప్పెరపాడు దళితుల భూముల్లో కొంతమంది రోడ్డు వేయటాన్ని గురువారం సాయంత్రం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన కొద్దిపాటి భూముల్లో అక్రమంగా రోడ్డు నిర్మించారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దళితులు తహశీల్దారు పద్మావతిని బుధవారం దళితులు కలిశారు. దళితుల ఫిర్యాదుపై దళితుల భూములను పరిశీలిం చేందుకు ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ వినోద్, విఆర్ఓ పరశురామిరెడ్డి లను పరిశీలనకు పంపారు. ఈ మేరకు ఆ ముగ్గురు దళితుల భూములను, అందులో వేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు రాయని వినోద్ బాబు అధికారులతో మాట్లాడుతూ 40ఏళ్ల క్రితం ప్రభుత్వం దళితులకు ఒక్కొక్కరికి 30సెంట్లు లెక్కన భూములు ఇచ్చిందని చెప్పారు. ఆ భూములకు పట్టాలు, పాస్ పుస్తకాలు కూడా ఇచ్చారని అన్నారు. ఇటీవల జరిగిన రిసర్వేలో జగనన్న భూ హక్కు చట్టం క్రింద కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చారని అన్నారు. వీరికి ఇంతకుమించి వేరే ఆధారం లేదని రెవిన్యూ అధికారులకు తెలిపారు. ఇందులో రోడ్డు నిర్మిస్తే వారికి ఎంత మిగులుతుందని ప్రశ్నించారు. తక్షణమే పేదలకు అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఈ భూమి దళితుల దేనని అన్నారు. ఇందులో రోడ్డు నిర్మాణం నేరమేనని అన్నారు. దళితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళితులు వేమూరి సునంద బాబు, ఎడ్లూరి శేషయ్య, పాలపర్తి అబ్రహం, పాలపర్తి దశరథ, ఉసులుమాటి బెనర్జీ, పాలపర్తి మస్తాను, పాలపర్తి మోషే, పాలపర్తి రత్నరాజు, పాలపర్తి అశోక్, పాలపర్తి సందీప్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి కనపర్తి రవికిరణ్

మోపిదేవి చొరవతో అభివృద్ధి

ప్రజాశక్తి - రేపల్లె

ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు చొరవతో పేటేరు గ్రామంలో అభివృద్ధి పనులు జరిగినట్లు పేటేరు వైసిపి ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ గుర్తు చేశారు. గ్రామానికి మంజూరైన రూ.5లక్షల ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో 8వ వార్డులో సీసీ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ రావు ప్రభాకరరావు సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ పేటేరు పంచాయతీ అభివృద్ధికి ఎంపి మోపిదేవి వెంకటరమణ రావు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఇప్పటికే పలు సిసి రోడ్లు, సచివాలయ భవనాలు, పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుతం 70మీటర్లు పొడవు అంచనాలతో సీసీ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం ఈనెల 28న జరుగుతుందన్నారు. ఈ సచివాలయ పరిధిలోని ప్రజలందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

స్తంభాలు వేశారు... లైట్లు ఏవీ...?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చెరుకుపల్లి రోడ్డులో బల్బులు లేని విద్యుత్ సంస్థంభాలు

స్థానిక పోలీస్ స్టేషన్ నుండి చెరుకుపల్లి వైపు వెళ్లే రహదారి మార్గంలో అద్దేపల్లి వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు బల్బులు కూడా ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులు కోరుచున్నారు. పోలీస్ స్టేషన్ నిర్మించక ముందు భట్టిప్రోలు బస్టాండ్ నుండి అద్దేపల్లి, ఇందిరాకాలనీ వరకు మాత్రమే విద్యుత్తు లైనుండేది. పోలీస్ స్టేషన్ నిర్మాణంతో దానికి సమీపంలో అద్దేపల్లి బస్టాండ్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. వీటికి రహదారి వెంట నిర్మించిన గృహాల వరకు స్తంభాలకు బల్బులు వేశారు. అక్కడ నుండి బస్టాండ్ వరకు మరో మూడు స్తంభాలు ఖాళీగా ఉన్నాయి. ఈ స్తంభాలకు కూడా విద్యుత్ బల్బులు ఏర్పాటు చేస్తే అద్దేపల్లి వరకు రాత్రి వేళల్లో పాదచారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని చెబుతున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు. గత నాలుగైదు ఏళ్లుగా ఈ మూడు స్తంభాలకు విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. అద్దేపల్లి నుండి నిరంతరం పోలీస్ స్టేషన్‌కు, బస్టాండ్ వరకు వివిధ పనులపై ప్రజలు తిరుగుతూ ఉంటారు. ఒక్కోసారి రేపల్లె నుండి గుంటూరు వెళ్ళే ఎక్స్ప్రెస్ బస్సులు అద్దేపల్లికి వెళ్లడానికి బస్టాండ్లో దిగి అద్దేపల్లి వరకు నడిచి వెళుతూ ఉంటామని, రాత్రి వేళల్లో చీకటిలో పాములు, జరులు కాళ్లకు అడ్డుపడుతూ ప్రమాదపరితంగా ఉంటుందని వాపోతున్నారు. ఈ మూడు స్తంభాల్లో ఒక స్తంభానికి విద్యుత్ ట్రాన్ఫారం కూడా బిగించి ఉందని తెలిపారు. దీని సమీపంలో అద్దేపల్లి గ్రామానికి అవసరమైన త్రాగునీటి బోర్లు కూడా ఏర్పాటు చేసి ఉండటంతో నీటిని విడుదల చేయడానికి కూడా సిబ్బంది అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారు. కానీ స్తంభానికి ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నప్పటికీ విద్యుత్ బల్బు లేకపోవడంతో సిబ్బందికి చీకటిలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి ప్రాధాన్యత కలిగిన మూడు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని బల్బులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. చీకట్లో ప్రజల ఇబ్బందులను అధికారులు గుర్తించాలని కోరుతున్నారు. నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నుండి అద్దేపల్లి బస్టాండ్ వరకు ఉన్న స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేస్తామని అన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజశక్తి - చీరాల

రోటరీ సామాజిక సేవల్లో ముందు ఉంటుందని క్లబ్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ విజయవాడలో ఐఐటి కోచింగ్ తీసుకొంటున్న విద్యార్థిని బోగిరెడ్డి సంయుక్త అనే విద్యార్థినికి ఫీజ్ నిమిత్తం రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. విద్యార్థిని గతంలో 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం వరకు ప్రసాదనగరం దొబేరా బాలికల వసతి గృహంలో చదివి మంచి మార్కులు సాధించిందని అన్నారు. కార్యక్రమంలో రోటరీ మాజీ ప్రసిడెంట్ డాక్టర్ ఐ బాబురావు, క్లబ్ ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ, జివై ప్రసాద్, డివి సురేష్, ఎంవి రామారావు, డేగల తిరుపతిరావు, నక్కల సురేష్, శివాంజనేయప్రసాద్, మోహనరావు, శంకరరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి రివర్స్ పాలన

సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ విమర్శ

ప్రజాశక్తి - పంగులూరు

ప్రజలకు ఆదర్శ వంతమైన పాలన అందిస్తానని అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి మొదటి రోజు నుండి రివర్స్ పాలన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం ఆయన చేపట్టిన సైకిల్ యాత్ర మండలంలోని కస్యాపురం నుండి ప్రారంభమై రేణింగవరం, కొండమూరు మీదుగా జనకవరం చేరింది. 10కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశారు. జనకవరంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు సైకో పాలనను అనుభవిస్తున్నారని అన్నారు. మరి కొద్ది రోజుల్లో సైకో పాలనను అంతమొందించి టిడిపి ఆధ్వర్యంలో ప్రజా పరిపాలనను తీసుకొచ్చేందుకు ప్రజలంతా ఐక్యం కావాలని కోరారు. గత 48రోజులుగా అక్రమంగా అరెస్టు కాబడి చంద్రబాబు జైల్లో ఉన్నాడని అన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నాడని కార్యకర్తలు దిగులు పడకుండా శాడిస్టుపాలనకు బుద్ధి చెప్పేందుకు ముందుకు సాగాలని కోరారు. రోడ్డు లేని చోట రింగ్ రోడ్డు ఉన్నట్లు, అందులో అవినీతి జరిగినట్లు కేసు పెట్టారని అన్నారు. ఫైబర్ గ్రిడ్డు విషయంలో కూడా కేసు పెట్టారని విమర్శించారు. ప్రజల వ్యతిరేకతను తట్టుకోలేక ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి నాయకులను భయపెట్టాలని జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసులో మొదట రూ.3వేల కోట్లు అవినీతి జరిగిందని, తరువాత రూ.300కోట్లు జరిగిందని, ఇప్పుడు రూ.27కోట్లు జరిగిందని దానికి కూడా ఎలాంటి ఆధారాలు చూపలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. 2024ఎన్నికలలో గెలవలేమని నిర్ధారణకు వచ్చిన వైసీపీ నాయకులు దొంగ

సైకిల్ యాత్రలో మాట్లాడుతున్న ఎంఎల్యే గొట్టిపాటి రవి

ఓట్లు ద్వారా గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో వైసిపి దొంగ ఓట్లను చేర్పించిన కేసులో నలుగురు పోలీసు అధికారులు బలయ్యారని అన్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్లు చేర్పించే వైసిపి నాయకులకు చంప పెట్టు లాంటిదని అన్నారు. ఒకవైపు అరాచకాలు, అన్యాయాలు చేస్తూ సిగ్గు లేకుండా వైసిపి బస్సుయాత్ర చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో ఏమి చేశారని బస్సు యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. 98శాతం హామీలు నెరవేర్చామని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి రూ.3వేలు పింఛన్ ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి ఏడాదికి కేవలం రూ.250పెంచాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని మరిచిపోయాడని అన్నారు. విదేశీ విద్య పథకానికి తూట్లు పొడిచారని అన్నారు. దళితులకు ఉన్న పథకాల పేర్లలో అంబేద్కర్ పేరు తొలగించి తన పేరును పెట్టుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు మొండి చేయి చూపిస్తున్నాడని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉపాధి చూపించడంలో జగన్‌రెడ్డి విఫలమయ్యాడని ఆరోపించారు. డిగ్రీలు చదివిన పిల్లలు బార్ షాపుల్లో పనిచేసే దౌర్భాగ్యం ఏర్పడిందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువు చెప్పే టీచర్లను బార్ల దగ్గర నిలబడి కాపలా కాసే పరిస్థితి జగన్‌రెడ్డి తీసుకొచ్చాడని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వాలు వస్తే మనం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిందేనని అన్నారు. అలాంటి ప్రభుత్వాలను రాకుండా ప్రజలంతా మేల్కొనాలని కోరారు. కృష్ణా డెల్టా క్రింద పైర్లు నీటితడి కోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు. నీరు లేక ఎండిపోయే పరిస్థితికి శాడిస్ట్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. పోలవరం పూర్తి చేయకపోవడం వలన రాష్ట్రంలో కరెంటు దొంగతనంగా తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. మొదట కస్యాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తర్వాత సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. తరువాత కస్యాపురం ఎస్సీ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. రేణింగవరంలో అంబేద్కర్, జగజీవన్‌రామ్ విగ్రహాలకు, కొండమూరు, జనకవరంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేశారు. దారి పొడుగునా సైకో పోవాలి - సైకిల్ రావాలి, సీఎం డౌన్ డౌన్, తెలుగుదేశం జిందాబాద్, గొట్టిపాటి నాయకత్వం వర్ధిల్లాలి, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, మాజీ జడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, టిడిపి మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేకర్, కస్యాపురం అధ్యక్షులు దూళిపాళ్ల రాజేష్, కోటేశ్వరరావు, ప్రసన్నాంజనేయులు, కూకట్ల రామంజి, దూళిపాళ్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు అమర్తపూడి ఏసోబు, ఉన్నం రవి, గరిమిడి జగన్మోహన్రావు, బొప్పూడి నాగేశ్వరరావు, వలపర్ల సుబ్బారావు, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, ఆదిరెడ్డి, పచ్చవ శ్రీనివాసరావు, శివరాజు, కాటా అంజయ్య, రామకూరు ఉపసర్పంచ్ పెడవల్లి అశోక్, మానం రమేష్ పాల్గొన్నారు.

'విదేశీ విద్య' ఘనత చంద్రబాబుదే

- దళితుల పథకాలు నిలిపి ముంచిన సీఎం జగన్
- వైసిపి పాలనలో 28పథకాలు రద్దు
- టిడిపి అధికారానికి వస్తే ఎస్సీ పథకాలన్నీ పునరుద్ధరణ
- మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - కారంచేడు

పేదింటి విద్యా కుసుమాలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా విదేశీ విద్య అభ్యసించే అరుదైన అవకాశాన్ని అప్పటి సిఎం చంద్రబాబు కల్పించారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. చంద్రబాబుపై సీఎం జగన్ అక్రమ కేసులు బనాయించేందుకు చూపిన శ్రద్ధలో కొంచెమైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిందని హితవు పలికారు. మండలంలోని కొడవలి వారిపాలెంలో గురువారం రాత్రి మన పల్లెకు మన ఏలూరి పాదయాత్రని ప్రారంభించారు. తొలుత తెలుగు మహిళలు

పల్లె యాత్రలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

హారతులతో స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ఎస్సీ, బిసి, ఎస్సీ కాలనీతో పాటు అన్ని వీధులు పర్యటించారు. మహిళలు, వృద్ధులు, పేదలను కలసి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడారు. టిడిపి హయాంలో ఎస్సీల అభ్యున్నతికి అమలు చేసిన 28పథకాలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. కొడవలివారిపాలెంను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. ఈపాటికే సీసీ రోడ్లు వేమని గుర్తు చేశారు. మురుగు నీటిపారుదలకు అధికారంలోకి రాగానే కాలువల నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని చెప్పారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక లేని అవినీతిని అంటగట్టి కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టడాన్ని ఉపేక్షించమని, వైసిపి నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబుని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు టిడిపి శ్రేణులు సంఘటితంగా పనిచేయాలని కోరారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి, నాయుడు హనుమంతరావు, షేక్ సంసుద్దీన్, పొద వీరయ్య, కొసరాజు సురేంద్రబాబు, కొడాలి శ్రీనివాసరావు, పూర్ణయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

పేడదిబ్బలతో అవస్థలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రోడ్డుపై ఇబ్బందికరంగా పేడదిబ్బలు

మండల పరిషత్తు, తాసిల్దార్ కార్యాలయ సమీపంలోని హనుమాన్‌పేటలో అధిక శాతం రైతు వర్గం నివసిస్తుంటారు. వీరికున్న పశువులు, గొర్రెల వ్యర్థాలను రహదారి వెంట గుట్టలు పోయడంతో ఆ గొట్టలు రహదారిపైకి వచ్చి రాకపోకలకు అంతరాయంగా కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలోనైతే వర్షానికి పేడగుట్టలు కరిగిపోయి రహదారిపైకి చేరి దుర్వాసనతో రాలేక వాపోతున్నారు. హనుమాన్‌పేట చివరన నివాసం ఉంటున్న వారికి ఈ రహదారిపై సమస్య తీవ్రంగా ఉంది. రహదారిపైకి వస్తున్న గుట్టలను పక్కకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైట్ బార్లీ సాగుపైనే ఆశలన్నీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

సాగునీరు లేక పోవటం, వరుణుడు కరుణించక పోవటంతో ఈ ఏడాది రైతులు ఏ పంట వేయాలో అర్థం కాక ఊగిసలాడుతున్నారు. మిర్చి సాగు చేసే సాహసం చేయడంలేదు. వైట్ బర్లి పొగాకుపైనే ఆశలన్నీ పెట్టుకొని సాగు చేస్తున్నారు. అక్కడక్కడా మిర్చి సాగు చేసినప్పటికి కుంటల్లో ఉన్న నీటిని పెట్టుకొని పంటలను కాపాడుకునేందుకు సాహసం చేస్తున్నారు. వైట్ బర్లీ మార్కెట్ ధర కూడా ఆశాజనకంగా ఉంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నాణ్యత గల పొగాకు క్వింటాలు రు.16వేల నుంచి రు.18వేల వరకు ధర పలుకుతుంది. దీంతో పత్తి, మిరప, శనగ, మొక్కజొన్నపంటల కన్నా వైట్ బర్లీ పొగాకు సాగు చేయటమే ఉత్తమమని రైతులు భావిస్తున్నారు. దీంతో వైట్ బర్లీ పొగాకు నారుకు గిరాకీ పెరిగింది. వర్షాభావం తో నారుమళ్ళు దెబ్బతిన్నాయి. దీంతో నారు ధరకు రెక్క లొచ్చాయి. నారు మూట రు.2500 నుంచి

మెట్ట భూముల్లో వైట్ బర్లీ సాగు చేస్తున్న రైతులు

రు.3వేలు ధర పలుకుతుంది. ఎకరా విస్తీర్ణానికి 7వేల నుంచి 8వేల మొక్కలు అవసరం అవుతాయి. మూటకు 6వేల మొక్క వరకు ఉంటుంది. ఈ లెక్కన ఎకరాకు రు.4వేలు ఖర్చు అవుతుంది. మార్టూరు మండలం బొబ్బేపల్లి, ద్రోణాదుల, తాతపూడి, మురికిపూడితో పాటు మరికొన్ని గ్రామాల్లో రైతులే స్వయంగా నారు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఇంకొల్లు మండలం హనుమోజిపాలెం, ఇంకొల్లు, దుద్దు కూరు, పావులూరు గ్రామాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

నేడు టిడిపి విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

టి సాయిబాబు

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తీసుకోవాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ హాల్లో సమావేశం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రి సభ్యులు నక్క ఆనందబాబు హాజరవుతారని తెలిపారు. నియోజవర్గంలోని టిడిప నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సదస్సులో మాట్లాడుతున్న అగ్రికల్చర్ డిడి విజయనిర్మల

రైతులకు అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయ నిర్మల తెలిపారు. ప్రకాశం జిల్లా ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. రైతులు రబి సీజన్ నందు ఎక్కువుగా మొక్కజొన్న, వరి సాగు చేస్తారని అన్నారు. ఈ ఏడాది సాగర్ నీరు అందుబాటులో లేకపోవడంతో సాగుచేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని కోరారు. నల్ల రేగడ భూముల్లో సెనగ పంట సాగుచేసుకోవటం ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు. నంద్యాల రీసెర్చ్ స్టేషన్ ద్వారా లభించే ఎన్‌బిఇజి-47, ఎన్‌బిఇజి-49 రకం విత్తనాలు వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. శాస్త్రవేత్త మృదుల మాట్లాడుతూ తేలికపాటి నేలలో మినుము, పెసర, ఉలవలు, జొన్నలు, సొయా చిక్కుడు సాగు చేసుకోవచ్చని అన్నారు. రైతులకు రాయితీపై తైవాన్ స్ప్రేయర్స్, బిందు సేద్యం, చిన్న ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావాల్సిన రైతులు మార్టూరు ఉద్యాన కార్యాలయంలో సంప్రదించాలని ఉద్యానశాఖ అధికారి జెన్నమ్మ సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఎడి పద్మావతి, మార్టూరు, బల్లికురవ ఎఒలు వీరగంధం కిరణ్ కుమార్, కుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెంటల సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు సూర్యలంక టోల్ గేట్ వేలం పాట

ప్రజాశక్తి - బాపట్ల

ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంకకు వచ్చే వాహనాల పార్కింగ్ నిర్వహణకు (టోల్ గేట్) వేలం పాట ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు బాపట్ల మండలం అడవి గ్రామ పంచాయతీ అధికారి గురువారం తెలిపారు. పంచాయతీ పరిధిలో బందెలదొడ్డి, సూర్యలంకబీచ్‌లో మరుగుదొడ్ల నిర్వహణ, వాహనాల పార్కింగ్ (టోల్ గేట్) రుసుము వసూళ్ల హక్కునకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో హెచ్చు పాట దారులకు హక్కులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వేలం పొందిన వాళ్లకు ఏడాదిపాటు రుసుములు వసూలు చేసుకునే వీలు ఉంటుందని తెలిపారు. వేలం ద్వారా పంచాయితీ ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టెండర్లు పొందిన వాళ్లు పంచాయితీ నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. మరుగుదొడ్ల టెండర్లు పొందిన వాళ్లు పరిశుభ్రత పాటించాలని సూచించారు.

ఫెర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ దాడులు

మూడు షాపులపై 6ఏ కేసు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ఫెర్టిలైజర్ షాపులపై ఒంగోలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. శ్రీవెంకట సత్యనారాయణ ట్రేడింగ్ కంపెనీకి రాణా దుకాణంలో అనుమతులు లేకుండా విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించి రూ.58 వేల విలువ కలిగిన మూడు క్వింటాళ్ల మినుము, 3.5 క్వింటాళ్ల బొబ్బరు విత్తనాలు సీజ్ చేసి.. దుకాణంపై 6ఏ కేసు నమోదు చేశారు. వాసవి ఫర్టిలైజర్స్ అండ్ జనరల్ మర్చంట్, ఆర్ఆర్ ఏజెన్సీస్‌లో తనిఖీ చేసి ఎమ్మార్పీ ధర కంటే అధికంగా ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రూ.1,00,459 విలువ కలిగిన యూరియా, డిఏ పిఎరువులను సీజ్ చేసి

తనిఖీలు చేస్తున్న అధికారులు

షాపులపై 6ఏ కేసు నమోదు చేశారు. దాడులలో విజిలెన్స్ వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర్ రెడ్డి, ఎస్సై కె వెంగల్‌రెడ్డి, కనిగిరి మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి పాల్గొన్నారు.

మహిళామార్ట్‌కు స్థల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని 565 జాతీయ రహదారికి ఆనుకొని ఆర్టీసీ బస్టాండ్ పక్కనే గల సర్వే నెంబర్ 46లోని ఏడు సెంట్ల స్థలాన్ని మహిళా మార్ట్ నిర్మాణానికి ఈ స్థలాన్ని కేటాయించేందుకుగాను గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర పురపాల, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలేనికి మహిళా మార్ట్ మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే ఖరీదైన స్థలాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే స్థలాన్ని సిద్ధం చేయాలని ఆదేశించడంతో రెవెన్యూ అధికారులు మహిళా మార్ట్‌కు కేటాయించేందుకు స్థలాన్ని సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, సర్వేయర్ సైదారావు, రెవెన్యూ సిబ్బంది, మహిళా మార్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన చేస్తున్న సబ్‌కలెక్టర్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి స్వాతి (9వ తరగతి), ఎ హర్షవర్ధన్‌రెడ్డి (10వ తరగతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రాతినిథ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. దీంతో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన టి స్వాతి, ఎ హర్షవర్ధన్‌రెడ్డిలను అభినందించారు.

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. యాక్సిస్ బ్యాంక్, ఫ్లక్స్ టెక్ సొల్యూషన్స్ కంపెనీ లలోని, రిలేషన్‌షిప్ ఆఫీసర్, యుఎస్ ఐటి రిక్రూటర్ సెక్టార్ లలో వివిధ రకాల ఖాళీలను భర్తీ చేయటానికి జాబ్ మేళా జరుగుతుందన్నారు. జిల్లాలోని 18 నుండి 29 సంవత్సరాల మధ్య ఉండి ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, ఎంబిఏ/ఎంసిఏ పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు ఆధార్ కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాల జెరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం రూ.12 వేల నుంచి 18,000 వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9505229845 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు త్రిపురాంతకంలో స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన కార్యక్రమం త్రిపురాంతకం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ తెలిపారు. ప్రతి శుక్రవారం మండలాలలో స్పందన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ నెల 27 నుంచి నవంబర్ 24వ తేదీ వరకు పలు మండలాలలో స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. శుక్రవారం త్రిపురాంతకంలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు హాజరు కావాలని, ఈ కార్యక్రమాన్ని త్రిపురాంతకం మండలంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. స్పందన కార్యక్రమం నవంబర్ 3వ తేదీ శుక్రవారం కొనకనమిట్లలో ఉదయం 10 నుంచి 2 గంటల వరకు, నవంబర్ 10న టంగుటూరులో ఉదయం 10 నుంచి 2 గంటల వరకు, నవంబర్ 17న కంభంలో ఉదయం 10 నుంచి 2 గంటల వరకు, 24వ తేదీ దొనకొండలో ఉదయం 10 నుంచి 2 గంటల వరకు జరుగుతుందన్నారు. ఆయా మండలాలలో జరిగే స్పందన కార్యక్రమాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

'ఓపెన్ హౌస్' లాంటి కార్యక్రమాలతో విజ్ఞానం

ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓపెన్ హౌస్ లాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా గురువారం బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ దగ్గర వున్న ప్రకతి వనంలో "ఓపెన్ హౌస్" (పోలీస్ శాఖ వినియోగించే పరికరాల ప్రదర్శన) కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలు వాటి పనితీరు, సాంకేతిక సాధనలను గురించి, వేలిముద్రలు సేకరించు పరికరాలు వాటి ఉపయోగాల గురించి ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వివరించారు. 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని వీక్షించడానికి బాపట్ల జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పి.మహేష్, ఏ.ఆర్ డి.ఎస్.పి - ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, బాపట్ల డి.ఎస్.పి టి.వెంకటేశులు, ఎస్.బి సిఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ బి. శ్రీకాంత్ నాయక్, హోంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, ఐ.టి కోర్ విభాగం ఆర్.ఎస్.ఐ సి.జె.భరత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియ

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక మామిడి పాలెంలోని ఈవిఎం గోదాములో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎఫ్ఎల్‌సి నిర్వహణ, పూర్తి చేసిన వాటిని భద్రపరుస్తున్న తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఎఫ్ఎల్‌సి ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. పటిష్ఠ భద్రత మధ్య ఈ మొత్తం ప్రక్రియను సిసి టివిల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లాగ్ బుక్, రిజిస్టర్ ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియ కోసం 12 బందాలు పనిచేస్తున్నాయని, అదనంగా మరో 2 బందాల కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. నవంబర్ 10 తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి

పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు 30 శాతం పని పూర్తి చేశామని, ఈవిఎంలు ఏవైనా తిరస్కరణకు గురైతే ఆ వివరాలను వెంటనే ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఈ ప్రాంగణంలోనే ఉండి మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ ఆర్. శ్రీలత, కలెక్టరేట్ లోని ఎన్నికల విభాగ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఉచితంగా వైద్యసేవలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన ముందులు అందజేస్తామని, సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా పిలుపునిచ్చారు. గురువారం బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపును కలెక్టర్ పి.రంజిత్‌బాషా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గత నెల 28న ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద కార్పొరేట్ హాస్పిటల్స్‌కు పంపడం

పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

జరుగుతుందన్నారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందన్నారు. ప్రజలకు అవసరమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్.విజయమ్మ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్, తహశీల్దార్ సుధారాణి పాల్గొన్నారు.

సురక్షతో అందరికీ ఆరోగ్యం

చీమకుర్తి: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పల్లామల్లిలో సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా సురక్ష పథకాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి.. మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి గండి నాగమ్మ, సర్పంచ్ తిరుపతమ్మ, సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు, క్రిష్టయ్య, వెంకటరావు, రోశయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి

రైతుసంఘం డిమాండ్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఖరీఫ్‌లో రైతులు వేసిన పంటలను కాపాడాలని రైతుసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు పరిశీలించేందుకు రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పర్యటనలో భాగంగా గురువారం మండలంలోని మాచవరం గ్రామంలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి జె.జయంతిబాబు మాట్లాడుతూ జూన్, జులైలో తొలకరించిన వర్షాలకు మిర్చి, పొగాకు, మినుము, వరి తదితర పంటలు సాగు చేశారని, ఆ తదుపరి వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో పంటలన్నీ ఎండుముఖం పట్టాయని చెప్పారు. రబీ సమయం వచ్చి నెల రోజులైనా వర్షం జాడ లేకోవడంతో రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏ రైతును కదిలించినా కన్నీటిపర్యంతమవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గుండ్లకమ్మ నుంచైనా నీరు వస్తుందని రైతాంగం ఆశించారు గానీ పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు దెబ్బతిని మరమ్మతులు చేపట్టడంలో

పంటను పరిశీలిస్తున్న నాయకులు

పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సాగరు నుండి కనీసం రెండు టిఎంసిలు నీటిని మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్టుకు విడుదల చేసి.. ఎండిపోతున్న పంటలను కాపాడి.. రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతులు ఈ పాటికే పెట్టుబడికి లక్షలాది రూపాయలు వెచ్చించారన్నారు. వర్షం పడక, ప్రాజెక్టు నుండి నీరు రాక రైతాంగం పూర్తిగా నష్టపోతోందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోకపోతే ఆందోళన ఉధతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.